ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బిఆర్ఎస్ పదేళ్ల పాలనతో కాంగ్రెస్ పార్టీ మూడు నెలల పాలనను బేరీజు వేసుకొని చూడాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.
2. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికపై చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సవాలు చేశారు.
3. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు విమర్శించారు.
4. రానున్న 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం , నల్గొండ , సూర్యాపేట , వనపర్తి , జోగులాంబ గద్వాల జిల్లాలో అక్కడక్కడ వేడి గాలుల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**SURYAPET**

బిఆర్ఎస్ పదేళ్ల పాలనతో కాంగ్రెస్ పార్టీ మూడు నెలల పాలనను బేరీజు వేసుకొని చూ డాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... చంద్రశేఖర రావు పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వ స్కూ ళ్లు మూతపడ్డాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడ్జెట్లో 20 , 000 కోట్లను కేటాయించామని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ప్రతి రైతుని ఆదుకుంటామని అన్నారు.

పిటిసి, సూర్యాపేట

**KISHAN:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికపై చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సవాలు చేశారు . తెలంగాణలో అధికారం చేపట్టాక అన్ని హామీలను నెరవేర్చామని చెబుతున్న రాహుల్ గాంధీ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలపై చర్చకు వచ్చి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కిషన్ రెడ్డి సవాలు చేశారు . బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ చేసిం దేమి లేదని అంటు కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని అన్నారు. హామీల అమలుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ ప్రజలు కాలం చెల్లిన కాంగ్రెస్ రాజకీయాల పట్ల ఆసక్తి చూపడం లేదని చెబుతూ కాంగ్రెస్ పార్టీని నెహ్రు - గాంధీ కుటుంబ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కిషన్ రెడ్డి అభివర్ణించారు.

**SHANKAR**

**KTR:**

6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే . తారక రామారావు విమర్శించారు . నిన్న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభ పై ఆయన సామాజిక మాధ్యమంలో స్పందిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంలో కాంగ్రెస్ పార్టీకి ట్రాక్ రికార్డు ఉందని పేర్కొన్నారు. నిన్నటి సభలో కాంగ్రెస్ నాయకులు చేసిన వాగ్దానాలన్నీ అబద్ధాలని ఆయన పేర్కొన్నారు. గతంలో పార్లమెంటు , శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావిస్తూ రైతుల ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభం, నీటి కొరత, నిధుల కొరతతో వివిధ రంగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రామారావు పేర్కొన్నారు.

X

**శ్రీధర్ బాబు**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్ల కైవసం చేసుకుంటుందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన పెద్దపల్లి పార్లమెంట్

నియోజకవర్గ  స్థాయి కార్యకర్తల సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సితక్క తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ... పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో  రూపొందించిదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో తాము ఇచ్చిన హామీలాంటిని నెరవేస్తామని తెలిపారు.

**పిటిసి, మంచిర్యాల**

**CDS:**

త్రివిధ దళాల మధ్య సమైక్యత, సమగ్రత పెంపొందించేందుకు కొత్త, తాజా ఆలోచనలు, చర్యలు, సంస్కరణలను ఉత్పన్నం చేసే లక్ష్యంతో ఒక త్రివిధ దళాల సదస్సు రేపటి నుంచి న్యూఢిల్లీలో జరుగుతుంది. పరివర్తన చింతన్ అనే పేరుతో జరిగే ఈ సదస్సుకు రక్షణ సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ అనిల్ చౌహాన్ అధ్యక్షత వహిస్తారు. త్రివిధ దళాలకు చెందిన సంస్థలు , సైనిక వ్యవహారాల విభాగం , రక్షణ సిబ్బంది  , సమీకృత కేంద్ర కార్యాలయం దళాలకు చెందిన అధిపతులు అందరూ తొలిసారిగా ఈ సదస్సులో పాల్గొంటారు. వివిధ  సేవలకు చెందిన అధికారులు వైవిధ్యంతో కూడుకున్న వారి అనుభవం  ,  అవగాహన ఆధారంగా సమైక్య సమీకృత లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు, సిఫారసులు చేస్తారు.

NSD

**JOINS:**

టిఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది . భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈరోజు అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు  . చివరిసారిగా డిసెంబర్ లో జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఉమ్మడి  ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నుండి  విజయం సా ధించిన  ఏకైక అభ్యర్థి తెల్లం వెంకట్రావు  మాత్రమే. కాగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మిగతా 9 స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాలు, సిపిఐ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇటీవల కాలంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , స్టేషన్ ఘ న్ పూర్  ఎమ్మెల్యే కడియం శ్రీహరి ,  బిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే.

PTC, KMM

**WORLD HEALTH DAY**

ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఆరోగ్య సేవలు అందుకోలేని ప్రపంచ జనాభాలో సగం మందికి పైగా ఉన్న 4.5 బిలియన్ ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందుబాటులోకి తీసుకరావడానికి ఉద్దేశించి నా ఆరోగ్యం - నా హక్కు అనే ఇతి వృత్తంతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 1950లో మొదటి ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని WHO నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆరోగ్యంపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**NSD**

**వరంగల్ జిల్లా పీ టీ సీ**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సేవలు ప్రశంసనీయం అని బల్దియా కమీషనర్ అశ్విని తానాజి వాకడే అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఐఎంఏ హాల్ లో బల్దియా పారిశుధ్య సిబ్బంది కోసం ఐ ఎం ఎ వరంగల్ శాఖ వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వ్యాధుల శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ .. నా ఆరోగ్యం - నా హక్కు అనే నినాదం తో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

**పీటీసీ, వరంగల్**

**ఆదిలాబాద్:**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా న్యాయ సేవ ప్రా ధికార సంస్థ అ ధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా , బేల మండలం , సిరసన్న గ్రామంలో వైద్య శిబిరం ఎర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా అదనపు న్యాయమూర్తి శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు న్యాయమూర్తి మాట్లాడుతూ ... వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు

పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి క్షమా దేష్పాండే, వైద్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పిటిసి, ఆదిలాబాద్

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని  వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... మెడిటేషన్ అనేది ఒక అద్భుతమైన ప్రక్రియ అని , దీనిని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక అరగంట చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

**WEATHER:**

మరో 24 గంటల వరకు భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం , నల్గొండ , సూర్యాపేట , వనపర్తి , జోగులాంబ గద్వాల జిల్లాలో  అక్కడక్కడ వేడి గాలుల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ కేంద్రం తెలిపింది . రానున్న ఏడు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలో అక్కడక్కడ బలమైన గాలులు,  ఉరుములు, మెరుపులతో కూడి న  ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.  గడిచిన 24 గంటల్లో ఖమ్మం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వేడి గాలుల తీవ్రత తో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే రాష్ట్రంలో ఒకటి , రెండు చోట్ల వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా,  నిన్న రామగుండం, భద్రాచలంలో అత్యధికంగా 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది.

PN

**WEATHER**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతన్నాయి. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన జిల్లాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , చుంచుపల్లి మండలంలోని గరి మెళ్లపాడులో  44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు  కాగా, మల్కారం,

అశ్వాపురం ప్రాంతాల్లో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా ముదిగొండ మండలం పమ్మిలో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లాలోని ఒకటి రెండు మండలాలు మినహా మిగిలిన మండలాల్లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లెందు, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అత్యల్పంగా గాలుల్లో తేమ శాతం 10 నుంచి 20 శాతం మాత్రమే ఉన్నట్టుగా వాతావరణశాఖ ప్రకటించింది. రోజు రోజకు పగటిపూట ఉష్ణో గ్రత పెరిగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోజు రోజుకు పగటిపూట ఉష్ణోగ్రత పెరుగుతూ వస్తోంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందిన వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

**PTC**

**నల్లగొండ**

ఈ వేసవిలో నల్గొండ జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగు నీరు సరఫరా చేయాలని, ఇందుకోసం అవసరమైన నిధులు కేటాయించాలని నల్లగొండ జిల్లా పరిషత్తు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా, ఇతర అంశాలపై చర్చించారు.

**పిటిసి, నల్లగొండ**

**<u>JOINS</u>**: The BRS Party faced another significant blow as its MLA Tellam Venkatarao, representing the Bhadrachalam constituency, officially joined the Congress party today. Chief Minister Reventh Reddy welcomed him into the party. During the Assembly elections held in December last year, Tellam Venkatarao emerged victorious as the sole BRS candidate from the erstwhile Khammam district, while the Congress secured eight seats and the CPI secured one out of the remaining nine seats. This development follows the recent trend of BRS members defecting to the Congress party, with Khairatabad and Stationghanpur BRS MLAs Danam Nagender and Kadiam Srihari, along with MPs and key leaders. PTC---9

**<u>WEATHER</u>**: Heat wave conditions are very likely to prevail at isolated places in Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Wanaparthy, Jogulamba Gadwal districts of State during the next 24 hours, Meteorological Centre said in its daily weather report that thunderstorms accompanied with Lightning and gusty wind are very likely to occur at isolated places in several districts of the State